# జీడిమెట్ల పోలీసుల మెరుపు దాడి.. 11.365 కిలోల గంజాయి పట్టివేత

**ఇద్దరు నిందితుల అరెస్ట్.. పరారీలో మరో వ్యక్తి**

**తెలుగు జ్యోతి న్యూస్ జీడిమెట్ల : ఆగస్టు 30**



కుత్బుల్లాపూర్: గంజాయి అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను జీడిమెట్ల పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి భారీగా 11.365 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన కుత్బుల్లాపూర్‌లోని హెచ్ఎంటీ జంగిల్‌లో పాత ప్రభుత్వ కళాశాల సమీపంలో ఆగస్టు 29న చోటుచేసుకుంది.
పోలీసుల వివరాల ప్రకారం.. విశ్వసనీయ సమాచారం మేరకు జీడిమెట్ల పోలీసులు దాడి నిర్వహించి లిమారేడుబుడి రాజు (33), సిరపు హేమ (41)లిలను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద తనిఖీలు చేయగా ఐదు బండిళ్లలో ప్యాక్ చేసిన 11.365 కిలోల గంజాయి, రెండు మొబైల్ ఫోన్లు, గంజాయి తరలించేందుకు ఉపయోగించిన బ్యాగులను స్వాధీనం చేసుకున్నారు.
విచారణలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చినట్లు పోలీసులు తెలిపారు. మారేడుబుడి రాజు.. విశాఖపట్నం జిల్లా మాడుగుల సమీపంలోని బుంపర రమణ వద్ద గంజాయిని తీసుకుని హైదరాబాద్‌కు తీసుకొచ్చినట్లు వెల్లడైంది. అనంతరం గంజాయిని విక్రయించేందుకు సిరపు హేమకు అప్పగించేందుకు ప్రయత్నించినట్లు దర్యాప్తులో తేలిందని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 814/2026గా కేసు నమోదు చేసి, ఎన్ డి పి ఎస్ చట్టంలోని సెక్షన్ 20(ఎ)(ii)(B) కింద చర్యలు చేపట్టారు. అరెస్ట్ చేసిన ఇద్దరు నిందితులను కోర్టులో హాజరుపరి చారు. కాగా, ఈ కేసులో పరారీలో ఉన్న బుంపర రమణను పట్టుకునేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు

# దాదాపు 700 మంది పట్టభద్రులకు డిగ్రీ పట్టాల ప్రదానం

**ఘనంగా శివ శివాని డిగ్రీ కళాశాల సమవర్తన--2026**

**తెలుగు జ్యోతి న్యూస్ కొంపల్లి : ఆగస్టు 30**





కొంపల్లిలోని శివ శివాని డిగ్రీ కళాశాల (అటానమస్) రెండో సమవర్తన--2026 కార్యక్రమం ఆదివారం హైదవ గౌరిక్ కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ కోర్సులను విజయవంతంగా పూర్తి చేసిన దాదాపు 700 మంది పట్టభద్రులకు డిగ్రీ పట్టాలను ప్రదానం చేశారు. కార్యక్రమానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ బి. సుధాకర్ రెడ్డి గౌరవ అతిథిగా హాజరై పట్టభద్రులకు డిగ్రీ పట్టాలను అందజేశారు. విద్యార్థులు తాము సంపాదించిన విద్యా జ్ఞానాన్ని సమాజ అభివృద్ధికి వినియోగిస్తూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆయన సూచించారు. మారుతున్న సాంకేతిక ప్రపంచానికి అనుగుణంగా నిరంతరం కొత్త విషయాలను నేర్చుకుంటూ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని అన్నారు. శివ శివాని గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ అధ్యక్షురాలు ఎస్. ఆరతి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. వైస్ ప్రెసిడెంట్, డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ డా. శైలేష్ సంపతి స్వాగత ప్రసంగం చేయగా, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ దీపికా సంపతి పట్టభద్రులను అభినందించారు. విద్యార్థుల విజయానికి వారి కృషి, పట్టుదలతో పాటు తల్లిదండ్రులు, అధ్యాపకుల సహకారం ఎంతో కీలకమని ఎస్. ఆరతి పేర్కొన్నారు. డిగ్రీ పట్టా విద్యా ప్రయాణంలో ఒక మైలురాయి మాత్రమేనని, కొత్త అవకాశాలకు ఇది ఆరంభమని అన్నారు. విద్యార్థులు జ్ఞానం, నైపుణ్యాలతో పాటు నిజాయితీ, క్రమశిక్షణ, బాధ్యత, మానవీయ విలువలను అలవర్చుకోవాలని డా. శైలేష్ సంపతి సూచించారు. విజయాలు, వైఫల్యాలను సమానంగా స్వీకరించి వాటి నుంచి పాఠాలు నేర్చుకోవాలని అన్నారు. యువత దేశ భవిష్యత్తుకు ప్రధాన శక్తి అని దీపికా సంపతి పేర్కొంటూ, విద్యార్థులు తమ ప్రతిభను దేశ ప్రగతికి, సమాజ అభివృద్ధికి వినియోగించాలని పిలుపునిచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ పి. మమత అకడమిక్ రిపోర్టును సమర్పించారు. కళాశాల విద్యా ప్రమాణాలు, నూతన కోర్సులు, నైపుణ్యాభివృద్ధి, ప్లేస్‌మెంట్లు, పరిశ్రమల అనుసంధానం తదితర అంశాల్లో సాధించిన పురోగతిని వివరించారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంకులు సాధించిన ప్రతిభావంతులైన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. ప్రథమ ర్యాంకర్లకు రూ.20 వేలు, ద్వితీయ ర్యాంకర్లకు రూ.10 వేలు, తృతీయ ర్యాంకర్లకు రూ.5 వేల చొప్పున నగదు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కళాశాల యాజమాన్య ప్రతినిధులు, విభాగాధిపతులు, బోధనా, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. డిగ్రీ పట్టాలు అందుకున్న విద్యార్థుల ఆనందోత్సాహాల మధ్య సమవర్తన--2026 కార్యక్రమం విజయవంతంగా ముగిసింది

# గాజులరామారంలో ఘనంగా 'వాఫుల్ కాసల్' ప్రారంభోత్సవం..

## ప్రారంభోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 8 వరకు రూ. 99కే వాఫుల్ లభ్యం.





**తెలుగు జ్యోతి ఆగస్టు 30 హైదరాబాద్ :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని గాజులరామారం డివిజన్, ద్వారకా నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన 'వాఫుల్ కాసల్' అవుట్‌లెట్‌ను ఆదివారం (ఆగస్టు 30, 2026) మధ్యాహ్నం 12:00 గంటలకు ముఖ్య అతిథిగా హాజరైన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ గౌడ్ ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిహెచ్ఎంసి కార్పొరేటర్ రావుల శేషగిరి రావు కూడా విశిష్ట అతిథిగా పాల్గొని నిర్వాహకులను అభినందించారు. దేశవ్యాప్తంగా 15 రాష్ట్రాల్లో 100కు పైగా బ్రాంచ్‌లతో విజయవంతంగా కొనసాగుతున్న వాఫుల్ కాసల్ ఇప్పుడు ద్వారకా నగర్ ప్రజలకు అందుబాటులోకి రావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. నూతన బ్రాంచ్ ప్రారంభోత్సవం సందర్భంగా కస్టమర్ల కోసం ప్రత్యేక ప్రారంభ ఆఫర్‌ను ప్రకటించారు. సెప్టెంబర్ 8వ తేదీ వరకు మెనూలోని ఏ వాఫుల్ అయినా కేవలం రూ. 99లకే అందిస్తున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మాట్లాడుతూ... నేటి తరం యువత స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకుంటూ పారిశ్రామికవేత్తలుగా ఎదుగుతుండటం అభినందనీయమని అన్నారు. 'షా షా షావర్మా' ఎంటర్‌ప్రెన్యూర్ వై. సుమంత్ రెడ్డి, 'హెన్రీ బర్బర్ సీఈఓ భాను ప్రకాష్ కలిసి ఈ బ్రాంచ్‌ను ప్రారంభించడం పట్ల వారికి శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక ప్రజలు ఈ ప్రత్యేక ఆఫర్‌ను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, వ్యాపారవేత్తలు పాల్గొని సందడి చేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారు



ఈరోజు నర్సంపేట్ గిర్నిబావి GRB కన్వెన్షన్ లో మాజీ సొసైటీ వైస్ చైర్మన్ పాలాయి రవికుమార్ సునీత గార్ల కుమారుడు మనోజ్ కుమార్ -సుజిత వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి మాధవ్ రెడ్డి గారు GRB సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి గారు ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్ రావు మార్కెట్ చైర్మన్ హరీష్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్. జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్ మండల ప్రెసిడెంట్ లావుడియా తిరుమల్ సొసైటీ చైర్మన్ మాదాటి శ్రీనివాస్ ఆవుల శ్రీనివాస్ పట్టణ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ సొసైటీ డైరెక్టర్ ఖఎ సుబ్బారెడ్డి మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి నర్సంపేట్ కోర్ట్ఆూౌ బండి శివ కుమార్ మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి వరంగల్ జిల్లా NSUI (W) అధ్యక్షులు బోడ శ్రీకాంత్ నాయక్ నెక్కొండ మండల సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతిరెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## నూతన దంపతులను ఆశీర్వదించిన BRS సీనియర్ నాయకులు



నెక్కొండ మండల కేంద్రంలో అమీన్‌పేట గ్రామానికి చెందిన కుల్ల వెంకటేశ్వర్లు గారి కుమారుడి వివాహ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ కార్యక్రమంలో దీ=ూ సీనియర్ నాయకులు కారింగుల సురేష్ గౌడ్ గారు, నెక్కొండ పట్టణ మాజీ ఉపసర్పంచ్ దేవనబోయిన వీరభద్రయ్య గారు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియ జేస్తూ, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు పాల్గొన్నారు.

## నూతన వదువరులను ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి గారు

నెక్కొండ మండలం అమీన్ పేట వాస్తవ్యులు కుళ్ళ అరుణ -వెంకటేశ్వర్లు గార్ల కుమారుడు మూర్తి -రమ్య గార్ల వివాహ వేడుక కి హాజరై నూతనవదువరులను ఆశీర్వదించిన నర్సంపేట నియోజకవర్గ టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి గారు జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్ సూరిపల్లి సోసైటీ చైర్మన్ మాదటి శ్రీనివాస్ సోసైటీ డైరెక్టర్ కేవీ సుబ్బారెడ్డి మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గరికపాటి హన్మంత్ రావు నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివకుమార్ మాజీ సోసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి అంబఊ వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ శ్రీకాంత్ సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతి రెడ్డి మైనారిటీ కాంగ్రెస్ నాయకులు మహ్మద్ అన్వర్ కుళ్ళ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు



# హైదర్‌నగర్‌లో ఘనంగా బీఆర్ఎస్ కార్యాలయ ప్రారంభోత్సవం







**అడ్డగుట్టలో బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం -- ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాం: బిఆర్ఎస్ సీనియర్ లీడర్ సుబ్బరాజు**

తెలుగు జ్యోతి ఆగస్టు 30 హైదర్ నగర్ డివిజన్ హైదరాబాద్:

హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని అడ్డగుట్టలో బీఆర్ఎస్ నూతన కార్యాలయ ప్రారంభోత్సవం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సుబ్బరాజు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరై కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పార్టీ కార్యకలాపాలను మరింత బలోపేతం చేయడంతో పాటు, డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు నాయకులు తెలిపారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సుబ్బరాజు మాట్లాడుతూ, హైదర్‌నగర్ డివిజన్ ప్రజలకు ఏవైనా సమస్యలు ఉన్నా, ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా నూతన కార్యాలయాన్ని ఎప్పుడైనా సంప్రదించవచ్చని తెలిపారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని చెప్పారు. ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు ఈ కార్యాలయం నిరంతరం అందుబాటులో ఉంటుందని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలతో మమేకమై వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. బీఆర్ఎస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు అందరూ ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు కొలను హనుమంత్ రెడ్డి ఆశీస్సులు



తెలుగు జ్యోతి న్యూస్ కొంపల్లి, ఆగస్టు 30

కొంపల్లి డివిజన్ పరిధిలోని చందర్ రెడ్డి గార్డెన్స్‌లో రిటైర్డ్ ఎస్సై చంద్రశేఖర్ తనయుడు సాయి రాహుల్--సంజనల వివాహ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలను హనుమంత్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. సాయి రాహుల్--సంజన దంపతుల వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అన్నారం గోపాల్ రెడ్డి, జైబెరి గోపాల్, ఉపేందర్ తదితరులు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

## హైడ్రా కి జై కొట్టిన మియాపూర్ డివిజన్ నివాసితులు..




తెలుగుజ్యోతి, మియాపూర్ ఆగస్టు 30:

హైడ్రా సంస్థ అధికారులకి జై కొట్టిన పెబ్బల్స్ బే, రాఘవేంద్ర , లోటస్ అస్పిరా అపార్ట్మెంట్ వాసులు విశ్వనగర వికాసం కి చెరువుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న హైడ్రా కి మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎఫ్ సి ఐ కాలనీ, రాఘవేంద్ర టవర్స్, లోటస్ అస్పిరా అపార్ట్ మెంట్ వాసూల్లు ఆదివారం రోజు సంఘ సేవకులు, అట్టేపల్లి లక్ష్మీ నారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ రామప్రభు ఏ ఆర్ పి టీమ్ సభ్యులు కలసి పెద్ద ఎత్తున హైడ్రా అధికారులకి ప్లే కార్డ్, పెద్ద బ్యానర్ పట్టుకుని తమ సంపూర్ణ మద్దతు ను తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చెరువుల కబ్జాలను అరికట్టి వాటి పునరుజ్జీవం కోసం తెలంగాణ సి.ఎం రేవంత్ రెడ్డి, హైడ్రా కమిషనర్ రంగనాథ్ ల కృషి అమోఘం అని భవిష్యత్ తరాల అవసరాల కోసం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అభినందనీయం అని అన్నారు. అలాగే పటేల్ చెరువు సుందరీకరణ అభివృద్ధి పనులు కూడా వేగవంతంగా చేపట్టి మురుగు నీటి కాలువ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని అధికారుల కీ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. మురుగు నీరు చెరువులోకి వదిలితే నీరు కలుషితం అయిపోయి విపరీతంగా దోమల వల్ల రోగాల భారిన పడుతున్నాం అని తెలిపారు.

# ఆంజనేయ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్‌కు కొత్త కార్యవర్గం కొలువుదీరు











**కాలనీ అభివృద్ధే లక్ష్యం.. సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తాం: అధ్యక్షుడు జామన్ మహేంద్ర**

తెలుగు జ్యోతి ఆగస్టు 30 హైదరాబాద్ :

హైదరాబాద్‌లోని మూసాపేట ఆంజనేయ నగర్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు నూతన కార్యవర్గం ఘనంగా కొలువుదీరింది. ఇటీవల జరిగిన అసోసియేషన్ ఎన్నికల్లో కృష్ణంరాజు ప్యానెల్‌పై జామక మహేంద్ర ప్యానెల్ ఘన విజయం సాధించింది. ఎన్నికల్లో విజయం సాధించిన నూతన కార్యవర్గ సభ్యులు తాజాగా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. నూతన కార్యవర్గంలో ప్రెసిడెంట్‌గా జామన్ మహేంద్ర, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వై. నారాయణ రావు, వైస్ ప్రెసిడెంట్లుగా ప్రభాకర్ రావు, డాక్టర్ గట్టు భాస్కర్, జనరల్ సెక్రటరీగా ఐ. శ్రీనివాస్ రెడ్డి, ట్రెజరర్‌గా లోకేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు జామక మహేంద్ర మాట్లాడుతూ, తనపై మరియు తన ప్యానెల్‌పై నమ్మకం ఉంచి ఘన విజయం అందించిన కాలనీ వాసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా నూతన కార్యవర్గం సమష్టిగా పనిచేస్తుందని అన్నారు. కాలనీలో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటామని తెలిపారు. ముఖ్యంగా రోడ్లు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, తాగునీరు, వీధి దీపాలు, భద్రత తదితర మౌలిక వసతుల మెరుగుదలకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. కాలనీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరినీ కలుపుకొని ముందుకు సాగుతామని, ప్రజల సూచనలు మరియు సమస్యలను ఎప్పటికప్పుడు స్వీకరిస్తూ అందుబాటులో ఉండే కార్యవర్గంగా పనిచేస్తామని మహేంద్ర ప్యానెల్ సభ్యులు తెలిపారు. ఆంజనేయ నగర్ కాలనీని మరింత అభివృద్ధి చెందిన, సౌకర్యవంతమైన కాలనీగా తీర్చిదిద్దేందుకు తమ వంతు కృషి చేస్తామని వారు స్పష్టం చేశారు. నూతన కార్యవర్గానికి కాలనీ వాసులు అభినందనలు తెలిపి, రానున్న కాలంలో అసోసియేషన్ మరింత సమర్థవంతంగా పనిచేసి కాలనీ అభివృద్ధికి బాటలు వేయాలని ఆకాంక్షించారు.

## గోపీనగర్‌లో ఘనంగా బోనాల ఉత్సవాలు



తెలుగుజ్యోతి శేరిలింగంపల్లి, ఆగస్టు 30

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గోపీనగర్‌లో అమ్మవారి ఆలయం వద్ద ఆదివారం బోనాల ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నిజం చెపుతాం విలేకరి ఇంచార్జి లచ్చుగొని శ్రీకాంత్ తన కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి బోనాలతో అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించగా, అమ్మవారి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. భక్తుల జయజయధ్వానాలతో గోపీనగర్ ప్రాంతం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.

# చొప్పకట్లపాలెంలో ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ ముత్యాలమ్మ తల్లి వేడుకలు...

**అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన సర్పంచ్ కాటేపల్లి అశ్విని శేఖర్...**
**విశేష సంఖ్యలో పాల్గొని జయప్రదం చేసిన ట్రాక్టర్ ఓనర్లు, గ్రామస్తులు...**

బోనకల్ ఖమ్మం జిల్లా ఆగస్టు 30
తెలుగు జ్యోతి ప్రతినిధి;



బోనకల్ మండల పరిధిలో ఉన్న చొప్పకట్లపాలెం గ్రామంలో ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో శ్రీ ముత్యాలమ్మ తల్లి వేడుకలు అత్యంత వైభవంగా, ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు, అలంకరణలు చేసి భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను జరిపారు.?ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాటేపల్లి అశ్విని శేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గ్రామంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, భోగభాగ్యాలతో తులతూగాలని, పాడిపంటలతో గ్రామం సుభిక్షంగా ఉండాలని ఈ సందర్భంగా సర్పంచ్ ఆకాంక్షించారు. ట్రాక్టర్ యూనియన్ సభ్యులు మరియు గ్రామస్తులు అత్యంత ఉత్సాహంతో ఈ వేడుకలను నిర్వహించారు. ఆలయ అర్చకులు నవీన్ శర్మ మంత్రోచ్ఛారణల మధ్య అమ్మవారికి పూజాధికాలు నిర్వహించారు.?ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ ఓనర్లు తన్నీరు కిషోర్, తన్నీరు మురళి, తన్నీరు రమేష్ బౌయినపల్లి రాము, బోయిన్పల్లి దినేష్ ఆదిమల్ల ప్రవీణ్, బండి ప్రవీణ్, కొండేటి గోపి బాలు పోయిన చంటి, తెల్లబోయిన కిట్టయ్య, బాలు చిన్న బోసు కొనకంచి రఘు, కొనకంచి నాగరాజు కావూరి నరసింహారావు, బూసి కృష్ణ, దారెల్లి శ్రీను దర్శ ధన మూర్తి మరియు తదితరులు విశేష సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223

# మల్లేపల్లి లో మెడికల్ క్లినిక్, మానస ఫార్మసీ నీ ప్రారంభించిన భరత్.





తెలుగు జ్యోతి దినపత్రిక ఆగస్టు, 30 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా, కొండాపూర్ మండలం, మల్లేపల్లి గ్రామంలో ఈరోజు భరత్ ,మెడికల్ క్లినిక్, మానస ఫార్మసీ ని ఈరోజు ఉదయం ప్రారంభించారు. భరత్ కుమార్ వారి కుటుంబ సభ్యులు, చర్ల గోపులారం పంచాయతీ కార్యదర్శి శ్రీమతి ప్రమీల గారితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు ఉమ్మడి మెదక్ జిల్లా అట్రాసిటీస్ విజిలెన్స్ కమిషన్ మాజీ కమిషన్ డైరెక్టర్, డాక్టర్ ప్రేమానందం పాల్గొన్నారు. ఏం విట్టాల్ కొండాపూర్ మండల మాజీ ఎంపీపీ, బిఆర్ఎస్ పార్టీ కొండాపూర్ మండలం అధ్యక్షులు, విజయ గౌతమ్ రెడ్డి నాయకులు,వారితోపాటు చర్ల గోపులారం సర్పంచ్ ,జీ మహేశ్వరి సతీష్, గోపులారం గ్రామ ఉపసర్పంచ్ పుణ్యమ్మ రాముల యాదవ్, జి సతీష్ నాయకులు, రాములు యాదవ్, పంచాయతీ సభ్యులు, జి నవీన్ కుమార్, మల్లేపల్లి, చర్ల గోపులారం గ్రామానికి చెందిన, నాయకులు తదితరులు పాల్గొన్నారు. మానస ఫార్మసీ, మెడికల్ క్లినిక్ వ్యవస్థాపకులు మేనేజింగ్ డైరెక్టర్ భరత్, వచ్చిన వారిని ఆహ్వానించి వారిని శాలువాలతో సత్కరించారు. ఙ,ప్రేమానందం రాష్ట్ర నాయకులు, గోపులారం సర్పంచ్ జీ మహేశ్వరి సతీష్ లు మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన మల్లేపల్లిలో మెడికల్ క్లినిక్ ,మానస ఫార్మసీని ఏర్పాటు చేసినందుకు భరత్ ను వారి కుటుంబ సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. నాణ్యమైనటువంటి మెడిసన్ ను విక్రయించి ప్రజలకు సేవ చేయాలని తెలియజేసి నారు. మల్లేపల్లి గ్రామ పరిధిలో మానస ఫార్మసీ, మెడికల్ క్లినిక్ ను ఏర్పాటు చేసినందుకు భరత్ ను వారి కుటుంబ సభ్యులను అభినందించారు. మీరు ప్రజలకు నాణ్యమైన మందులను విక్రయించి, సేవ చేసి మల్లేపల్లి గ్రామ ప్రజలతో పాటు, చుట్టుపక్కల గ్రామాల వారి అభిమానం చురగొనాలని తెలియజేశారు.

# ఘనంగా మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు.

**జి పి ఎల్‌బి 3 క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి.**

తెలుగు జ్యోతి దినపత్రిక ఆగస్టు 30 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా, గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ చిన్న పావని కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను శ్రీ కేజీ యువసేన సభ్యులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన జిపిఎల్ ,3, క్రికెట్ టోర్నమెంట్ ను బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.
ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకొని టోర్నమెంట్ లో పాల్గొంటున్న యువతకు శుభాకాంక్షలు తెలిపారు. క్రీడలు యువతలో ఐక్యత, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంతోపాటు ఆరోగ్యకరమైన జీవన చేతికి దోహదపడతాయని చిమ్ముల గోవర్ధన్ రెడ్డి అన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కుమార్ గౌడ్ ఆయురారోగ్యా





లతో, సుఖ సంతోషాలతో మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సురభి కుమార్ గౌడ్, సంజీవరెడ్డి, కిషన్, నాయకులు వెంకటరామిరెడ్డి, దేవేందర్రెడ్డి ,ఎండి హుస్సేన్ ,టి రాజు ,మహేష్ ,శేఖర్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి మురళి ,ఆంజనేయులు, కరుణాకర్ గౌడ్ ,దాసరి సాయి యాదవ్ ,నరేష్ ,సాయి , శ్రీనివాస్, రవి ,సి కేజీ యువసేన సభ్యులు క్రీడాకారులు యువకులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మునిపల్లి (ఎం ఆర్ పి ఎస్ )మండల కమిటీ ఎన్నిక.

**సెప్టెంబర్ 9 చలో వరంగల్**
**జాతీయ మహా సభను**
**విజయవంతం చేయండి.**
**అసమానతలు లేని సమ సమాజ**
**నిర్మాణానికి, మహాజనుల**
**రాజ్యాధికారానికి**
**సిద్ధం కావాలి.**





తెలుగు జ్యోతి దినపత్రిక ఆగస్టు 30 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ వారి ఆదేశాల మేరకు, మునిపల్లి మండలం కోఆర్డినేటర్ జంగం నవీన్ మాదిగ, అందోల్ నియోజకవర్గం ఇంచార్జ్ పి సంతోషి మాదిగ, అధ్యక్షతన మునిపల్లి మండలం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విఎస్ రాజు మాదిగ, శ్రీనివాస్ మాదిగ, ఎం ఆర్ పి ఎస్ మాజీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మైసగళ్ల బుచ్చంద్ర మాదిగ పాల్గొని మాట్లాడుతూ అసమానతలు లేని సమ సమాజ నిర్మాణం కోసం, భవిష్యత్తులో మహాజనుల రాజ్యాధికారం సాధించేందుకు ప్రతి ఒక్కరూ పెద్ద ఎత్తున సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రతి గ్రామంలో (ఎం ఆర్ పి ఎస్ )గ్రామ కమిటీల నిర్మాణం చేయాలని, చలో వరంగల్ జాతీయ మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మునిపల్లి మండలం ఎం ఆర్ పి ఎస్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడు జంగం వినయ్ ప్రసాద్ మాదిగ, అధికార ప్రతినిధి పి డేవిడ్ మాదిగ, ప్రధాన కార్యదర్శి ఎం సుధాకర్ మాదిగ, ఏర్పుల దేవేందర్ మాదిగ, ఉపాధ్యక్షులు జంగం రాజు మాదిగ, కార్యదర్శి ఎం భూపతి మాదిగ, సహాయ కార్యదర్శి కే పవన్ మాదిగ, ఈ కార్యక్రమంలో( ఎం ఎస్ పి )జిల్లా నాయకులు గంధ గల వీరయ్య మాదిగ, మునిపల్లి మండల కోఆర్డినేటర్ జంగం నవీన్ కుమార్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎదురుచూపులు..

## ఎల్ఐసీ పేరుతో మోసం చేస్తున్నారా


**ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న నిరుపేదలకు ఇళ్లపై స్పష్టత ఎప్పుడు?**

వికారాబాద్ జిల్లా బ్యూరో, వి. వెంకటేష్ చారి తెలుగు జ్యోతి న్యూస

ప్రజాపాలనలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న నిరుపేద కుటుంబాలు నేటికీ తమకు ఇల్లు ఎప్పుడు వస్తుందోనని ఆశగా ఎదురుచూస్తున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలతో సొంతింటి కల నెరవేరుతుందని ఆశించిన పేదలకు ప్రస్తుతం ఎదురుచూపులే మిగిలాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మాట ఇచ్చి మాట తప్పుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం అంటూ ప్రతిపక్షాలు, కొందరు ప్రజలు విమర్శలు చేస్తున్నారు. ప్రజాపాలనలో దరఖాస్తులు స్వీకరించిన సమయంలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని ప్రభుత్వం ప్రకటించిందని, అయితే ప్రస్తుతం ఎల్ఐసీ పేరుతో కొత్త నిబంధనలు, ప్రక్రియలపై గందరగోళం నెలకొంటోందని వారు ఆరోపిస్తున్నారు.ఏళ్లుగా సొంత ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్న నిరుపేదలు తమ దరఖాస్తుల పరిస్థితి ఏమిటి? అర్హుల జాబితాలో తమ పేర్లు ఉన్నాయా? ఇళ్ల మంజూరు ఎప్పుడు జరుగుతుంది? అనే ప్రశ్నలకు అధికారులు, ప్రభుత్వం స్పష్టమైన సమాధానం ఇవ్వాలని కోరుతున్నారు.
ప్రజాపాలనలో దరఖాస్తు చేసిన ప్రతి అర్హ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఎప్పుడు? అనే ప్రశ్న ఇప్పుడు పేదలలో చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వం వెంటనే స్పష్టమైన ప్రకటన చేసి, అర్హత కలిగిన లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజల ప్రశ్న ఒక్కటే --- హామీ ఇచ్చిన ఇల్లు ఎప్పుడు

## సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈరోజు (బి ఆర్ ఎస్ )ముఖ్య నాయకుల సమావేశం.

తెలుగు జ్యోతి దినపత్రిక ఆగస్టు 30 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.



సంగారెడ్డి జిల్లా న్యూస్, సంగారెడ్డి పట్టణంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఈరోజు ఉదయం 11 .00.గంటలకు బి ఆర్ ఎస్ ముఖ్య నాయకుల సమావేశం కలదు. సంగారెడ్డి నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించబడుతుంది. ఈ సమావేశంలో కొండాపూర్ మండలం, సంగారెడ్డి మండలం, సదాశివపేట మండలం, కంది మండలం, సదాశివపేట పట్టణం, సంగారెడ్డి పట్టణం, ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సంగారెడ్డి నియోజకవర్గం కు చెందిన రాష్ట్రస్థాయి నాయకులు, జిల్లా స్థాయి నాయకులు, మండల పట్టణ అధ్యక్ష కార్యదర్శులు, మండల పట్టణ కార్యవర్గ సభ్యులు, మాజీ మండల పట్టణ అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొనాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.విధిగా ముఖ్య నాయకులు హాజరు కావాలని తెలియజేశారు.

## జిన్నారంలో ఘనంగా పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన



**హాజరైన (బిఆర్ఎస్ )రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి,**
**గుమ్మడిదల మున్సిపల్ వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్యా రెడ్డి.**

తెలుగు జ్యోతి దినపత్రిక ఆగస్టు 30 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా , జిన్నారం మున్సిపల్ కేంద్రంలో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సి జి ఆర్ ట్రస్టు చైర్మన్ , చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, గుమ్మడిదల మున్సిపల్ వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య గోవర్ధన్ రెడ్డి హాజరై పోచమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. గ్రామదేవతల పూజలు మన సాంప్రదాయాలు, సాంస్కృతికి ప్రతీకలని, భక్తిశ్రద్ధలతో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. పోచమ్మ తల్లి కృపతో జిన్నారం ప్రాంత ప్రజలకు మంచి జరగాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రతి కుటుంబం సుఖశాంతులతో ఉండాలని వారు ప్రార్థించారు.
ఈ కార్యక్రమంలో జిన్నారం ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొని పూజలు నిర్వహించారు.

## కాంగ్రెస్ విఫల పాలనపై బీఆర్ఎస్ నిరసనలను విజయవంతం చేయాలి..

## మాజీ మంత్రి పువ్వాడ పిలుపు

బీఆర్ఎస్ పార్టీ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల తరపున ప్రశ్నిస్తూ ఉద్యమిస్తుందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. సెప్టెంబర్ 1 నుంచి 10వ తేదీ వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రత్యేక కార్యాచరణలో భాగంగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పువ్వాడ వెల్లడించారు.కార్యనిర్వాహక ప్రభుత్వ సేవలను తెలుసుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1,000 రోజులు గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో, పరిపాలనలో పూర్తిగా విఫలమైందని ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించడంతోపాటు ప్రజలను చైతన్యపరిచేందుకు బీఆర్ఎస్ పార్టీ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని అన్నారు.

